19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 11 జూన్ 2025 పేజీలు : 8

## సబ్ స్టేషన్ ఏర్పాటుతో అధిక లోడు నియంత్రణ

◆ఉప ముఖ్యమంత్రికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 10 :** రాయికల్ పట్టణంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ పై అధిక లోడుతో నియంత్రించేందుకు మండలంలోని మైతాపూర్ గ్రామాన్ని కేంద్రంగా చేసుకొని అదనంగా విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ రాశారు.మైతాపూర్ గ్రామ పరిధిలో 1787, కుమ్మరి పెల్లి గ్రామ పరిధిలో 977 విద్యుత్ కనెక్షన్లు కాగా, 100 కెవి ట్రాన్స్ఫర్స్ 33, 63 కెవి ట్రాన్స్ఫర్స్ 28, 25 కే.వి ట్రాన్స్ఫర్స్ 57, 16 కె.వి ట్రాన్స్ఫర్స్ 5, 25 ఎల్ లు 9,15 ఎల్ లు 36 ఉండడంతో అధిక లోడుతో గ్రామాలకు వ్యవసాయ,గృహ అవసరానికి విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని లేఖలో పేర్కొన్నారు. అత్యధికంగా వ్యవసాయ భూమి కలిగిన మైతాపూర్, కుమార్ పెల్లి గ్రామాలను కలుపుతూ 33.11 కెవి విద్యుత్తు సబ్ స్టేషన్ ను మంజూరు చేయగలరని కోరారు. నూతన సబ్ స్టేషన్ ఏర్పాటుకు మైతాపూర్ గ్రామానికి చెందిన రైతులు స్థలం సమకూర్చడానికి అనుకూలంగా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## మంత్రి అడ్లూరికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 10 :** ఎండపల్లి మండల కేంద్రంతో పాటు రాజారాంపల్లిలో  మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మొదటిసారిగా ధర్మపురికి వస్తున్న సందర్భంగా మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ధర్మారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపెల్లి, పెగడపల్లి, బుగ్గారం, ధర్మపురి, మండలాలకు సంబంధించిన పార్టీ నాయకులు కార్యకర్తలు, గజమాలతో సాదరంగా ఆహ్వానించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, వాహనాలకు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. తనలాంటి సామాన్య కార్యకర్తకు క్యాబినెట్లో చోటు కల్పించడం కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలందర్ రెడ్డి వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండటి గోపిక,పొనుగోటి శ్రీనివాస రావు, మద్దుల గోపాల్ రెడ్డి,మొహమ్మద్ బషీర్,గెల్లు చంద్ర శేఖర్ యాదవ్,మొహమ్మద్ అభి, ఎలుక రాజు,జాడి రాజేశం,గెల్లు శ్రీనివాస్ యాదవ్,రమేష్,విజయ్ ,లక్ష్మణ్,అన్ని మండలాల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రిపదవి ధర్మపురి ప్రజల చలువే

◆నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతా : మంత్రి అడ్లూరి

◆రాష్ట్ర మంత్రి అడ్లూరికి స్వంత నియోజకవర్గంలో ఘన స్వాగతం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 10 :** తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణం చేసిన అడ్లూరి లక్ష్మన్ కుమార్ మొదటి సారి మంగళవారం తన స్వంత ధర్మపురి నియోజక వర్గానికి రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతోపాటు, ప్రజలు ధర్మారం మండలం పత్తిపాక వద్ద ఘనంగా స్వాగతం పలికారు.అక్కడి నుండి  రాజారాంపల్లె,వెల్గటూర్, రాయపట్నం మీదుగా ధర్మపురి కి చేరుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి సారి మంత్రిపదవితో నియోజక వర్గానికి రావడంతోనాయకులు, ప్రజలు పెద్దఎత్తున స్వాగత తోరణాలు, బాజాభజంత్రీలతో పుష్పగుచ్చాలు అందిస్తూ,శాలు వాలు కప్పుతూ,మహిళలు మంగళ హారతులు ఇస్తూ దారి పొడవునా తమ ప్రియతమ నాయకునికి నీరాజనాలు పలికారు.నియోజకవర్గం లోని ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి మండలాల ప్రజలు నాయకులు రాజారాంపల్లి వద్ద ఘనస్వాగతం పలికారు, వెల్గటూర్ లో కాంగ్రెస్ శ్రేణులతో పాటు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో శాలువాలు కప్పి మంత్రి అడ్లూరినిసన్మానించారు. అనంతరం రాయపట్నంలో ధర్మపురి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికి ర్యాలీతో ధర్మపురి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ మంత్రి గా తొలి సారి స్వంత నియోజకవర్గం లో అడుగిడగా ఘనస్వాగతం పలికిన ప్రజలకు,పార్టీశ్రేణులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ, తాను మంత్రి పదవి పొందడం ధర్మపురి నియోజకవర్గ ప్రజల చలువేన న్నారు. ఎమ్మెల్యే గా ప్రజలు తనను గెలిపించి ఆశీర్వదించ డం వల్లనే తనకీ అవకాశం లభించిందని, నియోజక వర్గ ప్రజలకు తానెప్పుడు రుణపడి ఉంటానని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు.ప్రజల ఆశీర్వా దం,పార్టీ అధిష్టానం ఇచ్చిన ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకొని ధర్మపురి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ స్వాగత ర్యాలీలో మంత్రి అడ్లూరితో పాటు నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు, మద్దుల గోపాల్ రెడ్డి, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ గుండాటి గోపికా జితేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

◆జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత



**చురకలు విలేకరి, గొల్లపల్లి, జూన్ 10 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని,భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సద స్సులను సద్వినియోగం చేసు కోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత తెలిపారు. మంగళవారం గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ అవగాహనా సదస్సులో అడిషనల్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో రెవెన్యూ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ప్రజల నుండి భూ సమస్యల అర్జీలు స్వీకరించామన్నారు. ఆయా సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు.ఇదే విధంగా జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. గుంజపడుగు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. అర్జీదారుల సమస్యలను అడిషనల్ కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్డెస్క్, రిజిస్టర్లను పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి

◆జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 10 :** జగిత్యాల పట్టణంలో ప్రజలు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 40వ వార్డులో రూ.20లక్షల టియుఎఫ్ఐడిసి నిధులతో బిటి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అంతకుముందు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ 40వ వార్డులో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జగిత్యాల నూకపల్లిలో డబుల్ బెడ్రూంలను నిర్మించామని, పట్టణ పారిశుద్ధ్యంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.జగిత్యాల అభి వృద్ధి రూ.70 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని,నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికి ఎంపి అర్వింద్ తో కలసి కేంద్ర మంత్రులను కలిశానని, జగిత్యాల అభివృద్దే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డితో కలసి పని చేస్తాన న్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీమున్సిపల్ చైర్మన్లు ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం,నాయకులు గోలి శ్రీనివాస్,ఆవారి శివకేసరి బాబు, ఓరుగంటి నగేష్,ప్రతాప్,డిఈ నాగేశ్వర్,ఏఈ శరణ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాశి బాగ్ టెంపుల్ ఇంచార్జిగా దొంతుల లక్ష్మణ్



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,జూన్10 :** జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశానుసారం ఈరోజు మెట్పల్లి పట్టణంలోని కాశీ బాగ్ టెంపుల్ పాత కమిటీ మరియు కొత్త కమిటీ గురించి చర్చించడం జరిగింది కాశి బాగ్ టెంపుల్ తాత్కాలిక ఇంచార్జిగా దొంతుల లక్ష్మణ్ (గణేష్ మెడికల్) నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం యమ రాజయ్య ఎర్రోళ్ల హనుమాన్లు నాయిని సురేష్ మరియు కాశి బాగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్10 :** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెల్లుల్ల ఐదో సెంటర్ లో పిల్లల తల్లిదండ్రులతో పిల్లలకు ప్రీస్కూల్ కార్యక్రమాలో నిర్వహించే విధానం గురించి అవగాహన తల్లుల కమిటీ,గర్భిణీ, బాలింతలు, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల పేరెంట్స్ ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది అంగన్వాడీలో పిల్లలకు ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించే విధానం గురించి సిడిపిఓ మనెమ్మ అవగాహన కల్పించారు.ఈ మేరకు పిల్లల మేధో వికాసం,చిన్న పెద్ద కండరాల అభివృద్ధి కలిగించే ఆటల గురించి పాటల గురించి కథల గురించి తల్లులకు వివరించి మూడేండ్ల పై పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి మనెమ్మ సూపర్వైజర్ షమీమ్ సుల్తానా అంగన్వాడి టీచర్ నీరజ,తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం లెక్కింపు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, జూన్ 10 :** మండలంలోని వెల్లుల శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు జరీపినట్లు కార్యనిర్వహణ అధికారి కాంత రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జాతర అనంతరం హుండీ లెక్కింపులో భాగంగా దేవాదాయశాఖ జిల్లా పరిశీలకులు రాజమొగిలి పర్యవేక్షణలో వివిధ సేవా టిక్కెట్లు,అమ్మవారి హుండీ ద్వారా మొత్తం రూ.82887, మిశ్రమ వెండి పది గ్రాములు, అమెరికా 9 డాలర్స్ వచ్చినట్లు తెలిపారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు పెద్దఎత్తున తరలిరాగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూసినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి కే.కాంత రెడ్డీ తెలిపారు. దేవాదాయ శాఖ డిప్యూటీ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్, గుంటుక కేశవ, గంగవ్వ నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

## నిందితునికి మూడేళ్ల జైలుశిక్ష, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 10 :** జగిత్యాల జిల్లా మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన ముత్తయ్యను అతని తమ్ముడు బీరయ్య పారతో కొట్టగా కుడిభుజంపై గాయమైంది. ముత్తయ్య రెండవ తమ్ముడు నడిపి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ కిరణ్ కుమార్ నిందితు డైన బీరయ్యపై కేసు నమోదు చేశారు.ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కుమార్ వాదనలు వినిపించగా, న్యాయమూర్తి అరుణ్ కుమార్ సాక్ష్యులను విచారించి మంగళవారం నిందితుడైన బీరయ్యకు మూడేళ్ల జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయకుమార్, ఎస్ఎస్ఐ కిరణ్ కుమార్, లైజనింగ్ అధికారులు ఎస్ఐ శ్రీకాంత్, కిరణ్ కుమార్, పిసి సునీల్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# కేక్ కట్ చేసి సంబరాలు జరిపిన నాయకులు



చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 10 : కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు చౌరస్తాలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ గార్లు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులైన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ రథసారథిగా మానకొండూరు ఎమ్మెల్యేగా ప్రజా సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా మానకొండూరు నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తున్నారని, నియోజకవర్గం లో వారు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అక్కడి ప్రజలు నీరాజనం పడుతున్నారని గుర్తు చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య ఎస్సీ సెల్ కన్వీనర్లు జీడి రమేష్, జుంజుపల్లి వివేక్ కాంగ్రెస్ నాయకులు కర్ర రాజశేఖర్ , గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్ను సింగ్, జైపాల్, దండి రవీందర్, కుర్రపోచయ్య, కిమ్ ఫహద్, యనమల మంజుల, ములకల కవిత యోనా తిరుమల తిట్ల ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### రోస్టర్ రికార్డులను పరిశీలించిన

# ఎస్.సి. ఉద్యోగుల చీఫ్ లైజన్ ఆఫీసర్




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 10 :** సింగరేణి అన్ని ఏరియాల వ్యాప్తంగా చేస్తున్న రోస్టర్ రికార్డుల పరిశీలనలో భాగంగా మంగళవారం జి.యం. కార్యాలయానికి విచ్చేసిన షెడ్యూల్డ్ కులాల చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్, కమిటీ సభ్యులు ఇ.రాజేశ్వర్, యం.వెంకటేశ్వరరావు, ఎ.నాగేశ్వరరావు, కె.తిరుపతి, గడిపల్లి మహేష్ లకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో ఉన్నటువంటి ఎస్.సి. డబ్ల్యు.ఏ. పోస్టుల ఖాళీలకు అనుగుణం గా షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ ప్రకారం రోస్టర్ విధానంలో చేపట్టిన నియామకాలు, పదోన్నతుల వివరాలను పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం కమిటీకి అందజేశారు.చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్, కమిటీ సభ్యులు రోస్టర్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులకనుగుణంగా ఏరియాలో అమలు చేస్తున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సివిల్ విభాగం ద్వారా నిర్వహిస్తున్న వివిధ కాంట్రాక్టులలో ఎస్.సి. రిజర్వేషన్ అమలును పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో పలు సలహాలు, సూచనలు అందించారు. షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ నిష్పత్తి ప్రకారం వివిధ గనులు, విభాగాలలో ఉన్న ఖాళీలు నింపడానికి సరిపడా ఉద్యోగులు లేనందున, షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులకు ఏరియాలో ఉన్న బ్యాక్ లాగ్ ఖాళీల వివరాలు, అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని ఏరియా లైజన్ ఆఫీసర్, సింగరేణి షెడ్యూల్డ్ కులాల ఉద్యోగుల సంఘం ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్ మాట్లాడుతూ ప్రస్తుత బహిరంగ మార్కెట్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని, నాణ్యతతో కూడిన బొగ్గును ఉత్పత్తి చేయాలని, ఉద్యోగులందరూ క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని, సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బి.వి.సత్యనారాయణ, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.రాజేంద్ర కుమార్, ఏరియా ఎస్.సి.ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు బత్తుల శంకర్, బాలాంకుస్, ఇ.శ్రీనివాస్, ఐ.ఉదయ్ కుమార్, బొచ్చు శంకర్, జి.రమేశ్, కె.రాజేష్ కుమార్, బి.భాస్కరరాజు, ఎం.శంకర్ దయాల్ శర్మ, బి.శ్రీనివాస్, అధికారులు గుర్రం శ్రీహరి, మతీన్ హుస్సేన్, పి.రాజేశం, ఆఫీస్ సూపరిం టెండెంట్ టి.వి.సురేష్ బాబు, శ్రావణి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) జూన్ 10 :** పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి తెలిపారు.మంగళవారం జిల్లా విద్యా శాఖ అధికారి డి మాధవి, పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో ఉపాధ్యాయులు, పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు గురించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వ పాఠశాలలో కట్టుది ట్టంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాలలోని తరగతి గదులు టాయిలెట్లు కారిడార్ మెట్లు ఆట స్థలాలు అసెంబ్లీ ప్రాంతాలు సిబ్బంది గదులు కార్యాలయ ప్రాంతాలు నీటి ట్యాంకులు అండ్ వాషింగ్ స్టేషన్లను ఎలా శుభ్రపరుచుకోవాలో అనే అంశం మీద ప్రతి మండలం నుంచి ఒక ఉపాధ్యాయునికి, 2 పారిశుధ్య సిబ్బం దికి శిక్షణ అందించామని అన్నారు. జూన్ 11 నాడు ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు , పారిశుధ్య కార్మికుల సిబ్బందికి మండల కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులపై అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. పాఠశాలలోని పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు తరచుగా కడుక్కోవడం, మన పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాల పట్ల అవగాహన కల్పిం చాలని విద్యాశాఖ అధికారి సూచిం చారు.ఈ కార్యక్రమం లో స్థానిక మండ ల విద్యాశాఖ అధికారి టి సురేందర్, రిసోర్స్ పర్సన్ దయాకర్, సమన్వ యకర్త అజీమ్ దబీర్, సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల ఒడి...సర్కారు బడి..!

**-శిధిలావస్థలో పాఠశాల భవనాలు**
**-అస్త వ్యస్తంగా మరుగుదొడ్లు,ముత్రశాలలు**
**-పలు పాఠశాల లకు లేని వంటశాల షెడ్లు**
**వసతులు కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం**
**-రేపటి నుంచి ప్రారంభం కానున్న పాఠశాలలు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (10) :** ప్రభుత్వ పాఠశాలు సమస్యలతో సతమతం అవుతున్నయి. శిథిలావస్థలో భవనాలు,అస్తవ్యస్తంగా ముత్రశాలు,మరుగుదొడ్లు మారి కనిసం నీటి సౌకర్యం లేక మలం తో నిండి దుర్ధం వెదచల్లుతున్నాయి.విధ్యర్దులకు మధ్యాహ్నం భోజనం కోసం ఉండల్సిన కిచన్ షెడ్లు లేక ఆరుబయట నే వంటలు చేస్తున్నరు.పలు పాఠశాలలో కనుసం ముత్రశాలు లేక విధ్యర్దుల ఇక్కట్లు వర్ణణతితం గా మారింది.రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల లు పున ప్రారంభం కానుడగాపాఠశాలకు వచ్చే విద్యార్థులకు అసౌకర్యాలే స్వాగతం పలుకను న్నాయి.ఒక వైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం బడి బాట కార్యక్రమాలు చేపడుతుంటే మరో వైపు ప్రభుత్వ బడులకు వచ్చే వారికి కనీస వసతులు లేకపోవడంతో ఇబ్బం దులు ఎదురవనున్నాయి.సమస్యలు ఇలానే ఉంటే ప్రభుత్వ బడులో ఎలా అడ్మిషన్ చేయ్యలనే విధ్యర్దుల తల్లిదండ్రులు వాపోతున్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్,తిమ్మపుర్,తిమ్మపుర్ తండ, యామపుర్,ఫకీర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్,వర్షకోండ, డబ్బ,ఎర్రపుర్,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 31 వరకు ఉండగా ఒకటి నుంచి పది వరకూ విద్యార్థులు 2595 మందికి విధ్యర్దులు చదువుతున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వం ఉపాధ్యా యులు గ్రామలలో ఇంటింటికి వెళ్ళి పాఠశాలలో అడ్మషన్ ల పెంపుకు కృషి చేస్తున్నరు.

**అసంపూర్తిగా టాయిలెట్స్..**

వర్షకోండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాయిలెట్స్ నూతన నిర్మాణం చేపట్టగా అవి గోడల వరకే నిర్మాణం పూర్తయి అసంపూర్తిగా ఉన్నాయి.గతంలో ఉన్న టాయిలెట్స్ స్థానంలో నూతన నిర్మాణాల కోసం నిధులు మంజూరు కాగా నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ గోడల వరకే చేపట్టి రెండు నెలలుగా పనులను మధ్యలోనే ఆపేశాడు.రెండు రోజుల్లో బడులు ప్రారంభం అవుతుండడంతో టాయిలెట్స్ నిర్మాణ పనులు మొదల య్యేనా? పాఠశాలకు వచ్చే విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యం ఎలా కల్పిస్తారనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇక పోతే ప్రైమరీ పాఠశాలలో ఉన్న టాయిలెట్స్ నిర్వహణ అయితే మరీ అద్వానంగా తయారైంది.తిమ్మపుర్, బర్దిపుర్, డబ్బ తదితర గ్రామలలో టాయిలెట్స్ డోర్ విరిగి పడి ఉండడమే కాకుండా చెత్త చెదారంతో నిండిపోయి ఉన్నాయి. అంతే కాకుండా విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకోవడానికి కనీసం ట్యాప్స్ కూడా లేకపోవడం ప్రభుత్వ పాఠశాలనిర్వహణ ఏ మేరకు ఉందనేదానికి నిదర్శనం అవుతుంది.

**శిథిలావస్థకు భవనాలు...**

మండలం లోని అమ్మపెట్,డబ్బ తదితర గ్రామలలోని పాఠశాల లలో భవనాలు శిథిలావస్థకు చెరాయి అట్టి రుంలలోనే చదువు లు విధ్యర్దులకు చెబుతున్నారు.రుంలు పెచ్చులు ఉడి గోడలు దెబ్బతిన్నాయి.డబ్బ గ్రామంలో పాఠశాల ముందు పెద్ద గోయ్యా ఉంది.ప్రస్తుతం కోత్త అకాడమీ క్ ఇయర్ ప్రారభం కు ముందు జిల్లా కలెక్టర్ దృష్టికి పంపి పనులకు శ్రీకారం చుట్టాలని గ్రామల ప్రజలు కోరుతున్నారు.

**రక్షణ లేని పాఠశాలు ...**

మండలం లోని పలు పాఠశాల లలో కనిసం ప్రాహరి గోడలు లేవు,అవీ ఉన్న గేట్లు ఉండవు దింతో మందుబాబు లకు,తదితర కార్యకాలపాలకు అకతా యిలకు అడ్డాలు గా మారి పాఠశాల ను చిందరవందరగా మారుస్తున్నారు.

**బిల్లులు రాకనే నిలిచిన పనులు**
**సంఘం సాగర్ మాజీ సర్పంచ్ (బర్దిపుర్)**

పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమ్మబడి కమిటీ ల ద్వారా మౌలిక సదుపాయాల ఎర్పాటు కోసం నిధులు మంజూరు చేసింది. పనులు చేసిన వారికి సకాలంలో నిధులు మంజూరు కాక సదరు కాంట్రాక్టర్లు మధ్యలోనే పనులు నిలిపివేశారు. ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కి మరిన్ని నిధులు మంజూరు చేయ్యలి.

**పాఠశాల లో సౌకర్యాలు ఎర్పాటు కు కృషి**
**మండల విధ్యదికారి బండారి మధు (ఇబ్రహింపట్నం)**

ప్రభుత్వ పాఠశాలలో చదువు కునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఉండేందుకు టాయిలెట్స్ నిర్మాణం,వాటి శుభ్రత,తలుపుల ఎర్పాటులో కాంక్టర్ల జాప్యం ఉంది. వీలైనంత త్వరగా టాయిలెట్స్ నిర్మాణం. పలు పాఠశాల లో డొర్లు,గేట్లు ఎర్పాటు కోసం జిల్లా అదికారుల దృష్టి కి తిసుకోని వెళ్ళి సౌకర్యాలు కల్పించేల చుస్తాం.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రవీణ్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,జూన్ 10 :** ఇటీవల మెట్ పల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ఎన్నికైన మాసుల ప్రవీణ్‌ను గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటెల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సంగు గంగాధర్,శా లువతో సన్మానించారు కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భూమి సమస్యల పరిష్కారానికి భూ భారతి సదస్సు

**-ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వరప్రసాద్**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (10) :** భుమి సమస్యల పరిష్కారానికి భూ భారతి సదస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని భూ సమస్యలు ఉంటే భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని జగిత్యాల ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ వరప్రసాద్ అన్నారు. మంగవారం మండలంలోని వేమలకుర్తి, వర్షకోండ గ్రామాల్లో తహశీల్దార్ వరప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ రెండు బృందాలు గా భూ బారతి సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు మండల రైతులు ఎదైన భూ సమస్య ఉంటే గ్రామల వారిగా నిర్వహిస్తున్న భుభారతి సధస్సులలో ధరకాస్తు చేసి రసీదు తీసుకోవాలని, సమస్యలు ఉన్న భూముల దరకాస్తులు పరిశీలించి సత్వర పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుదని పేర్కొన్నారు.గ్రామలలో పలువురు పలుసమస్యలపట్ల దరకాస్తు ఇవ్వగా స్వీకరించారు.ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 'జనంసాక్షి' ఎడిటర్ పై కేసు...

**-ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై దాడియే**
**-టియుడబ్ల్యూజే (ఐజెయు) ప్రింట్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్**




**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , జూన్ 10 :** జనం సాక్షి పత్రిక ఎడిటర్ మహ్మద్ ముజీబుల్ రెహమాన్ పై నమోదు చేసిన కేసు ముమ్మాటికి పత్రికా స్వేచ్ఛపై దాడిగా పరిగణిం చాల్సిందేనని ఆ కేసును వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజెయు)ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు అధ్యక్ష కార్యదర్శులు మంగళ వారం ఓ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఎవరికైనా వ్యతిరేకంగా వార్తలు రాస్తే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయాలే కానీ అక్రమంగా కేసులు నమోదు చేయటం ఎంతవరకు సమంజసమని వారు విమర్శించారు.పెద్ద ధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో రెహమాన్ లేన ప్పటికీ ఫ్యాక్టరీ యాజమాన్యం రెహ మాన్ పై ఫిర్యాదు చేయడం, దానికి రాజోలి పోలీసులు కేసు నమోదు చేయ డం కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమేనని, ప్రజా వ్యతిరేకతను జనంసాక్షి పత్రికలో ప్రచురించడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం తట్టుకోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడిందని వారు ఆరోపించారు.జనం సాక్షి ఎడిటర్‌పై పెట్టిన కేసును విరమించుకోకుంటే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని టీయూడబ్ల్యూజే (ఐజెయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి అధ్యక్ష కార్యదర్శులు హెచ్చరించారు.

# పాఠశాల పునః ప్రారంభానికి సర్వం సిద్ధం

**-ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (10) :** పాఠశాల పున:ప్రారం భానికీ సర్వం సిద్ధం అయినట్లు ఇబ్రహింపట్నం మండల విధ్యదికారీ బండారి మదు పెర్కోన్నారు. మంగళ వారం విద్యార్థినీ విద్యార్థులకు కావల సిన పాట్యా పుస్తకాలు నోటు పుస్తకాలు ఇదివరకే పాఠశాలలకు అందించడం జరిగిదని, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు మోడల్ పాఠశాలకు కేజీబీవీ పాఠశాలకు విద్యార్థులకు సరిపోయే ఒక జత ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రధానో పాధ్యాయుల సమావేశంలో మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడు తూ ప్రధానోపాధ్యాయులు పున ప్రారంభం కంటే ముందుగానే పాఠశాల పరిసరాలు తరగతి గదులు టాయిలెట్స్ వంటగది వంట సామాగ్రి మొత్తం శు భ్రం చేసుకుని పునః ప్రారంభానికి సిద్ధంగా ఉండాలని, ఈనెల 12వ రోజున తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు , నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేయాలని సుచీంచారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 10 :** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా బీజేపీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం సూచించారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో మంగళవారం పార్టీ మండల అధ్యక్షులు గోపతి జనార్దన్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన వికసిత్ భారత్ లక్ష్యంగా దేశంలో సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానం లో ఉన్న భారతదేశం మోడీ పాలనలో నాలుగవ స్థానానికి చేరుకుందని, రానున్న రోజుల్లో అమెరికా,జర్మనీ తర్వాత అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతుంద న్నారు. 11 ఏళ్ల పాలనలో దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతితో,ఉచిత సిలిండర్,ఇంటింటికి మరుగుదొడ్డి, గత అయిదేళ్లుగా ఉచిత బియ్యం పంపిణి, కిసాన్ సమ్మాన్ నిధి, అసంఘటిత కార్మికులకు ఏడాదికి 12 రూపాయలకే బీమా, బేటీ పడావో బేటీ బచావో, పెద్దనోట్లు రద్దు లాంటి సంక్షేమ పథకాలను అమలు చేసి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందే విదంగా కృషి చేస్తున్నారని అన్నారు.మరోపక్క 370 ఆర్టికల్‌రద్దు,వక్ఫ్ బోర్డు సవరణ,జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వే లైన్ ల అభివృద్ధి, జమ్ము కాశ్మీర్ లో కొండల మధ్య రైళ్లు పరుగె డుతున్నాయంటే మోడీ చొరవ వల్లనేనన్నారు.మోడీజీ తీసుకొ చ్చిన అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటింటికి ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు కృషిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. బిజెపి రాష్ట్ర శాఖ సూచన మేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి బూతు లో కనీసం 11 మొక్కలు నాటి వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణ లో భాగస్వాములు కావాలని కోరారు. కోటిలింగాల ఆలయ ప్రాంగణం లో బిజెపి శ్రేణులు మొక్కలు నాటారు. ఆత్మనిర్భర్‌లో భాగంగా మేక్ ఇండియా ,మేడ్ ఇండియా,స్కిల్ ఇండియా లాంటి పథకాల ద్వారా భారతదేశం సొంత పరిజ్ఞానంతో ఆపరేషన్ సింధూర్‌లో ప్రయోగించబడిన బ్రహ్మోస్ మిస్సైల్స్ ప్రపంచాన్ని నివ్వెర పోయేలా చేశాయన్నారు. ఈ సమావేశంలో శక్తి కేంద్రాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు పారువెల్లి జీవన్ రావు,దనిశెట్టి సత్తన్న, భూమేష్, సంగ వెంకటగిరి, చక్రపాణి, శేఖర్, సుమన్, కిరణ్,పరమేష్, అశోక్, మహేష్,నరేష్,తిరుపతి,శంకర్, రాజయ్య, పుష్పలత, రాజవ్వ,నిఖిల్,ఎడ్ల తిరుపతి,బోధకుంట తిరుపతి,జితేందర్ ,రాజానర్సు,మొగిలి,ఈశ్వర్,నరేష్ చారీ, ఇండ్ల రాజేందర్,శ్యాం సుందర్,శివ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేటలో రైతులకు అవగాహన



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 10 :** ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్, దమ్మన్నపేట్ గ్రామంలో మంగళవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల నుండి శాస్త్రవేత్తలు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ తో అనుసంధానమై రైతుల ముందుకు రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్ర వేత్తలు మాట్లాడుతూ రైతులకు సాగు నీటి యాజమాన్యం,పంట మార్పిడి,చెట్లను పెంచడం పర్యావరణాన్ని కాపాడడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. వరి పంటలో నీటి తడులు పంట ఏ ఏ దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయవచ్చు అనే అంశం మీద రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభాలను పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని ఏ విధంగా కాపాడవచ్చు అనే అంశాల మీద అవగాహన కల్పించారు రైతులకు యూరియా ఎక్కువ వాడటం వలన కలిగే నష్టాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలస అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సత్యనారాయణ,శ్రీకాంత్, సంపత్ , శ్రీనివాస్ గారు,మండల వ్యవసాయాధికారి రాజ్ కుమార్, విస్తీర్ణ అధికారులు సమత, అయ్యోరి అజయ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతిదేవి సేవలు చిరస్మరణీయం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 10 :** మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతిదేవి సేవలు చిరస్మరణీయమని మెట్ పల్లి ఏఎంసి డైరెక్టర్ సంగు గంగాధర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతిదేవి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొమిరెడ్డి జ్యోతిదేవి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసి అనేక ఆందోళనల్లో పాల్గొవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, పెంట ప్రణయ్ తేజ, పల్లికొండ ప్రవీన్, వంశీ, ఖాజా అజీమ్, హరికుమార్, వెంకటేష్, పర్సయ్య, లక్ష్మణ్, మారుతి, ఏల్లేష్, గోపి, రాజేష్, రమేష్, సన్నీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బస్ పాస్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 10 :** విద్యార్థులపై భారం పడే విధంగా ఉన్న బస్ పాస్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆర్టీసి డిప్యూటీ మేనేజర్ జగదీశ్వరీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ ఉపకార వేతనాలు, ఫీజు రియింబర్స్మెంట్ మూడేళ్లుగా పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం విద్యార్థులపై భారం పడే విధంగా ప్రభుత్వం 20 శాతం బస్పాస్ చార్జీలను పెంచడం సరికాదన్నారు. ప్రభుత్వం స్పందించి పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మందా రాకేష్,నాయకులు మహేష్, సులేమాన్, నేహాల్, ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,జూన్ 10 :** మెట్‌పల్లి గోల్ హనుమాన్ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘ నూతన అధ్యక్ష కార్యదర్శులను మంగళ వారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యకులుగా సంగుగంగాధర్ , ఉపాధ్యక్షులుగా వొల్లడపు లింబాద్రి ,పుప్పాల ఆత్మరాం, కార్యదర్శిగా బెజ్జంకి నవీన్,కోశాధికారిగా బొడ్ల రాజేందర్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సంగు గంగాధర్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల అడ్మిషన్లు

**-మార్గదర్శకాల విడుదలకు మంత్రి పొన్నంకు విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 10 :** ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ఇవ్వాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను స్టేట్ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు మంగళవారం హైదరాబాద్ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ. నెం. 205 ప్రకారం ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు కోరారు. గల్ఫ్ బాధితుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## రియాద్‌లో సాటా ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ ఉల్ అద్హా వేడుకలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 10 :** సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో రియాద్ నగరంలో ఈద్ ఉల్ అద్హా వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. వ్యవస్థాపకులు మల్లేశం పిలుపు మేరకు ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా సాటా రియాద్ చాప్టర్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ కుల, మత భేదాలు లేకుండా మనం అందరం ఒకటిగా కలిసి ఈ పండుగను జరుపుకోవడం ఎంతో ఆనంద దాయకం. సౌదీలో మన తెలుగు కుటుంబాలకు ఇది ఒక చారిత్రక సంఘటన అని అన్నారు. రియాద్ ఉమెన్స్ చాప్టర్ అధ్యక్షురాలిగా శర్వాణి విద్యాధరణి మాట్లాడుతూ ఏ పరిస్థితులలోనైనా మనం ఐక్యంగా ఉండాలి. మనం ఎదగడమే కాకుండా, ఇతరులను కూడా ఎదగనిచ్చే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ నూర్ మహమ్మద్,రియాద్ ఇంజినీరింగ్ చాప్టర్ అధ్యక్షులు సింగు నరేష్ కుమార్, కోర్ టీం సభ్యులుగా శహబాజ్, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, అయాజ్, మిథున్ సురేష్, ముదిగొండ శంకర్, నయీమ్, అయాజ్, ముజామిలుద్దీన్, ఇలియాస్, కోకిల, మంజూష మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శం

**-బిజెపి కార్యకర్తలు అందరూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి**

**-బిజెపిపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 10 :** వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఆపై స్థాయి నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 11 సంవత్సరాల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 370 ఆర్టికల్స్ రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ బిల్లు, వంటి సాహసోపితమైన నిర్ణయాలను నరేంద్ర మోడీ చేపట్టి విజయం సాధించారని గుర్తు చేశారు. పహల్గాం గాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్ ముష్కరులను హతమార్చిన తీరును యావత్ ప్రపంచమే మెచ్చుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గొడుగు వినోద్ కుమార్, ప్రోగ్రాం కన్వీనర్లు,ముత్యాల రవీందర్, దాసరి భాస్కర్, నాయకులు పెద్ది మల్లారెడ్డి, మారుమూల కొమరయ్య, శ్రీనివాస్, లింగారెడ్డి, కొండల్ రెడ్డి, ఎల్లా గౌడ్ , మారం తిరుపతి రెడ్డి, పర్లపల్లి స్వామి, ఉడుత కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మేజిక్ రాజాకు స్ఫూర్తి పురస్కారం

**-రవీంద్ర భారతిలో సత్కారం మిమిక్రీ, స్టాండప్ కామెడీతో అలరించిన రాజా**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 10 :** సకల కళా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజా స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మంగళవారం నిర్వహించిన వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ వేడుకలలో హాజరైన అతిథులు మేజిక్ రాజాను శాలువాతో సత్కరించి, పురస్కారాన్ని అందజేశారు. స్థానిక లోకల్ ఛానల్ లో తొలితరం న్యూస్ రీడర్‌గా,పాత్రికేయునిగా, కళా కారుడిగా ఆయన బహుముఖ ప్రతిభ అభినందనీయమన్నారు. జాతీయస్థాయి ఛానెళ్ళలో ఏ న్యూస్ రీడర్ కు తీసిపోని విధంగా తప్పులు లేని భాషోచ్ఛారణ ఆయన సొంత మన్నారు. భాష మీద పట్టుతో నాటి ముఖ్యమంత్రి,మంత్రుల పలు బహిరంగ సభలకు వ్యాఖ్యాతగా వ్యవహరించడం ఆయన ప్రతిభకు నిదర్శనమని ప్రశంసించారు.రాజా కవి,రచయిత, వ్యాఖ్యాత,ఇంద్రజాలి కుడు, ధ్వన్య నుకరణ, మూకాభినయ కళాకారుడిగా, మోటివేటర్‌గా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అవార్డులు అందుకు న్నారని కొనియాడారు.కాగా రాజా ఈ పురస్కారం అందుకోవడం పట్ల స్థానిక స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, గోదావరి సరిగమలు, నియర్ అండ్ డియర్ స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి,ప్రముఖ కవి ఏనుగు నర్సింహా రెడ్డి, కాళోజి అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి, వసుంధర సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మధుకర్ వైద్యుల, కన్వీనర్ దేవీ లక్ష్మీ నర్సయ్య, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మేజిక్ రాజా మిమిక్రీ, స్టాండప్ కామెడీతో సభికులను కడుపుబ్బా నవ్వించారు.

# హిర ఫౌండేషన్ కరీంనగర్ ఔదార్యం...

**-బక్రీద్ పండుగ సందర్భంగా పేదలకు ఉచితంగా మాంసం పంపిణీ**




**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జూన్ 10 :** నగరంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన హిర ఫౌండేషన్ కరీంనగర్ ద్వారా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని పేదలకు ముస్లింలకు బక్రీద్ పండుగ సందర్భంగా ఉచితంగా మాంసం పంపిణీ చేసి ఔదార్యాన్నీ చాటారు. ఈ సందర్భంగా హిర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ మొహియుద్దీన్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని 80 గ్రామాలతో పాటు,పలు హామ్లెట్ పల్లెల్లో 4,570 కుటుంబాలకు బక్రీద్ పండుగ సందర్భంగా ఉచితంగా ఖుర్బానీ మాంసాన్ని పేదలకు, ముస్లింలకు కలిపి పంపిణీ చేశామన్నారు.హజ్రత్ ఇబ్రహీం అలైహివ సలాం, హజ్రత్ ఇస్మాయిల్ అలైహివ సలాంలా త్యాగాలకు స్మృతిగా సున్నత్ పై అమలు చేసి, అల్లాహ్ ను మెప్పు పొందాలని, ధనవంతుడు ఖచ్చితంగా ఖుర్బానీ ఇవ్వాలని, అందులోని మాంసాన్ని మూడు భాగాలు చేసి, పేదలకు మాంసాన్ని పంపిణీ చేయాలని మహనియ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సెలవిచ్చారని పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా హిర ఫౌండేషన్ కరీంనగర్ కుల మతాలకతీతంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రంజాన్ మాసంలో పేదలకు, అనాథలకు, బియ్యం, వంట సామగ్రి, బట్టలు అందించడం, బక్రీద్ మాసంలో మాంసం , సామాజిక, ఆర్థిక సాయం వంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఘనస్వాగతం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 10 :** మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారి ధర్మపురి నియోజకవర్గం వెళ్తున్న క్రమంలో కరీంనగర్ బైపాస్ ఎన్టీర్ విగ్రహం వద్ద సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఎండి తాజుద్దీన్, కొరివి అరుణ కుమార్, సమద్ నవాబ్,గుండాటీ శ్రీనివాస్ రెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి,అట్టెపు వేణు,దన్న సింగ్,మీరజ్,మాసూమ్ ఖాన్,నెల్లి నరేష్,మూల జైపాల్,షబానా మహమ్మద్,ముల్కల కవిత,అస్తపురం తిరుమల,ఊరడి లత,జ్యోతిరెడ్డి,హసీనా తదితరులు పాల్గొన్నారు.



## ఆర్.జి-3 ఏరియాలో పర్యటించిన రీజినల్ సేఫ్టీ జి.యం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 10 :** రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ మంగళవారం రామగుండం-3 ఏరియాలో పర్యటించారు.రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా రామగుండం-3 ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం. కార్యాలయంనందు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వారిని సన్మానించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఓసిపి-2 ఉపరితల గనిలో భద్రతాపరంగా తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలోఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బి.వి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, అధికారులు టి.నాగేశ్వరరావు,కోల శ్రీనివాస్,గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 10 :** వీణవంక మండల కేంద్రంలోనీ బస్టాండ్ వద్ద కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ 60వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ..ఆస్థా ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలనిఆ దేవుని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎండి సాహెబ్ హుస్సేన్,గ్రామ శాఖ అధ్యక్షులు వోరెం శ్రీనివాస్, ఇల్లందకుంట దేవస్థానం ధర్మకర్త జన్నుతుల మధుకర్ రెడ్డి, హరీష్ రెడ్డి, పైడి కుమార్, జగన్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పుడమిపుత్ర అవార్డు అందుకున్న "సాన"



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 10 :** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ చెందిన ప్రముఖ రైతు సాన రామకృష్ణారెడ్డి పుడమిపుత్ర అవార్డును హైదరాబాదులోని రవీంద్రభారతిలో మంగళవారం అందుకున్నారు. రైతు, జంతు ప్రేమికుడు, సానా రామకృష్ణారెడ్డికి హైదరాబాదులోని రవీంద్ర కాన్ఫరెన్స్ భారతి హాల్లో పుడమి పుత్ర అవార్డును వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ కు చెందిన పుడమిపుత్ర అవార్డుకు జూరీ కమిటీ ఎంపిక చేశారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు నరసింహారెడ్డి ,దేవీ లక్ష్మీనరసయ్య, కట్కు రే శంకర్ కే చంద్రశేఖర్ రెడ్డి జబ్బార్ ఖాన్ నల్లవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల మనసు గెలుచుకున్న గొప్ప నేత ఓవైసి

**-ఎంఐఎంను కరీంనగర్లో బలోపేతం చేద్దాం.. బల్దియాపై పట్టు నిలుపుకుంటాం**

**-మేయర్ ఎంపికలో ఎంఐఎందే కీ రోల్ ఈద్ మిలాప్‌లో ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**




**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జూన్ 10 :** ఎన్నికల్లో గెలిచి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని చూడమని వారి మనసులు గెలుచుకొని చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నేత అసదుద్దీన్ ఒవైసీ అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. సోమవారం రాత్రి ఎంఐఎం పార్టీ కార్యాలయంలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈద్ మిలాద్ కార్యక్రమంలో గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ కరీంనగర్ పట్టణంలో కొంతమంది మున్సిపల్ అధికారులు బిజెపి పార్టీ నాయకులకు అడుగులకు, మడుగులు ఒత్తుతూ డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియ అశాస్త్రీయంగా చేశారని మండిపడ్డారు. ఇందులో బిజెపి నాయకులు కీలకంగా వ్యవహరించి కావాలని ఎంఐఎంపై విమర్శలు చేసి దొంగే దొంగ అన్నట్లు వారి వ్యవహార శైలిఉందని దుయ్యబట్టారు.ఎంఐఎంపై ఆరోపణలు ప్రెస్ మీట్ పెట్టి చెప్పినప్పుడే ప్రజలకు అర్థమైందన్నారు.కొంతమంది మున్సిపల్ అధికారులు దళితులు,ముస్లింల మెజారిటీ ఓట్లను చీల్చి మున్సిపల్ కార్పొరేషన్ లో ఎంఐఎం పార్టీ గెలవకుండా కుట్రలు చేశారని ఆరోపించారు.ఇదే డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు నోరు మెదపలేకపోతుందని ప్రశ్నించారు.బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు సంబంధించిన అభ్యంతరాలను ఎందుకు పరిగణలోకి తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. డీలిమిటేషన్ ప్రక్రియను పాత పద్ధతిలో ఉంచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.దళిత, ముస్లింలను అణగదొక్కాలని ప్రయత్నం చేస్తే ఆ అధికారులకు రాబోయే రోజుల్లో భంగపాటు తప్పదన్నారు.డీ లిమిటేషన్ ప్రక్రియను అశాస్త్రీయంగా, అసంబద్ధంగా చేసిన అధికారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని, గుర్తింపు పొందిన ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించి డీలిమిటేషన్ ప్రక్రియను తిరిగి మరొక్కసారి చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన బిజెపి రాజకీయ లబ్ధి కోసం అధికారులను మచ్చిక చేసుకొని ప్రాకులాడిన ఎంఐఎం పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి నిలుస్తుందన్నారు. బల్దియాలో తన పట్టు నిలుపుకుంటుందన్నారు.ఎంఐఎం పార్టీని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా,సంస్థాగతంగా మరింత రెట్టింపుగా బలోపేతం చేద్దామని, కరీంనగర్ బల్దియాపై ఆకుపచ్చ జెండా ఎగురవేయడానికి యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా కంకణం కట్టుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా 25 స్థానాల్లో పోటీ చేయబోతుందని,మెజార్టీ స్థానాల్లో గెలిచి, మేయర్ ఎంపికలో హీరో ఎంఐఎం పార్టీ పోషించబోతుందన్నారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు,ఓటములను నిర్ణయించే నిర్ణయాత్మక శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని నిర్మాణ పరంగా, సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తుందని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్లు అధిష్టానం మాత్రమే నిర్ణయిస్తుందని వెల్లడించారు.ఎవరికి టికెట్లు వస్తాయి అనే సందేహాలు తలెత్తుతున్నాయని అందరి అనుమానాలను నివృత్తి చేయడానికి గులాం అహ్మద్ ఈ సమాధానం ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎంఐఎం నాయకులు సయ్యద్ బర్కత్ అలీ, హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరి యూసుఫ్, ఖమరుద్దీన్, ఆతిన, ఖాజా, ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, షర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్, అన్నేమల్ల సురేశ్, సుధాకర్, బాలరాజు, శంకర్ బాబు, సాజిద్, అసిమ్, మాజిద్ హుస్సేన్, అబ్దుల్లా ఖాన్, షాకిర్ నహ్దా, ఇంతియాజ్ సుల్తాన్ మిర్జా తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర, శరీర,అవయవ దానాలకు ముందుకు రండి

**-ప్రపంచ నేత్రదాన దినోత్సవం సందర్భంగా యువతకు సదాశయ పిలుపు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 10 :** మరణానంతరం కూడా మానవ శరీరాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని సదాశయ ఫౌండేషన్ జాతీయ సలహాదారు నూకా రమేష్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి అన్నారు. మంగళ వారం జూన్ 10 ప్రపంచ నేత్రదాన దినోత్సవం పురస్కరించుకొని రామగుండం డివిజన్3 లోని లి మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లోలి నేత్ర, శరీర,అవయవ దానాలపై శిక్షణార్థులకు అవగాహన కల్పించారు.మరణానంతరము నేత్రదానం వల్ల అంధులైన వారికి చూపు ప్రసాదించవచ్చని, అవయవ దానం వల్ల మరికొందరికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, శరీర దానం వైద్య కళాశాల విద్యార్థుల విద్యాబోధనకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.మరణాంతరం శరీరాలను ఖననం చేసినా, దహనం చేసినా ప్రయోజనం ఉండదని కనుక వాటిని సమాజ ప్రయోజనాల కోసం వైద్య కళాశాలలకు ఉపయోగించాలన్నారు.మొదటగా ఇన్స్టిట్యూట్ మేనేజర్ నేత్రదానానికి ముందుకు వచ్చి డోనార్ కార్డ్ స్వీకరించారు అలాగే శిక్షణ పొందిన 30మంది యువ ఉద్యోగులు సదాశయ ఆశయానికి సంసిద్ధత ప్రకటించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు వారికి డోనర్ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సదాశయ కార్యవర్గ సభ్యులు వెల్ది అనంతరాములు రాజమహేందర్ రెడ్డి సమ్మయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు. నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు వచ్చిన యువకులను ఆర్ జి 3 జిఎం కొలిపాక నాగేశ్వరరావు ఎస్ ఓ టు జిఎం బి వి సత్యనారాయణ అభినందించారు.,సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్, గౌరవాధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, మాజీ జెడ్పిటిసి వెంకటరమణారెడ్డి అభినందించారు.

# తాహసిల్దార్‌ను సన్మానించిన నాయకులు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (10) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్ మంగళవారం భు భారతి పరిశీలనకు రాగ అయనను పలు పార్టీలకు చెందిన నాయకులు తహశీల్దార్ వరప్రసాద్ ను వేరు వేరుగా శాలువతో



సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న, దేశెట్టి రాజరెడ్డి, పెంట లింబద్రి, పోతరాజు శివరాజం, నాంపల్లి వెంకటాద్రి,మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్,బర్కం శంకర్, దేశెట్టి రవీ,బుర్రి ముత్యం,అరె రమేష్,కొబ్బజి లక్ష్మీ నర్సయ్య,బెజరపు శ్రీనివాస్, కుమ్మరిపెల్లి మల్లేష్,బెజరపు శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి గుడురు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూంరెడ్డి ఆయన మరణం వైద్య రంగానికి తీరని లోటు

**-దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జూన్ 10 :** వైద్యరంగ కురవృద్ధుడిగా పేరుగాంచిన డా.భూంరెడ్డి మరణం కరీంనగర్ ఉమ్మడి జిల్లా వైద్య రంగానికి తీరని లోటని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. డాక్టర్ భూమ్ రెడ్డి మరణించిన అంశం తెలియగానే ఆయన నివాసానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులైన సూర్యనారాయణ రెడ్డి తదితరులను పరామర్శించారు. నేటితరం వైద్యులకు డాక్టర్ భూమిరెడ్డి జీవితం ఆదర్శమని ఈ తరం వైద్యులు డాక్టర్ భూమ్ రెడ్డిని మార్గదర్శకంగా తీసుకొని సామాజిక సేవకై కృషి చేయాలని కోరారు. కరీంనగర్ పట్టణంలో స్థాపించిన నాటి నుంచి ఆయన చనిపోయే వరకు ప్రజల మనిషిగా వైద్య వృత్తికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని చెప్పారు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లో ఎన్నో పదవులను అలంకరించిన చరిత్ర డాక్టర్ భూమిరెడ్డికే దక్కిందన్నారు.

## మధు ధర్మరెడ్డికి మెమొంటో అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 10 :** వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మ రెడ్డికి జ్ఞాపికను కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు. వసుధర విజ్ఞాన వికాస మండలి గత 32 సంవత్సరాలుగా వివిధ కార్యక్రమాలను చేపట్టారు. రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ కాలనీలో ప్రారంభమైన వసుంధర విజ్ఞాన వికాస మండలి 32 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పలువురు ప్రముఖులకు అవార్డులను అందజేయడం జరిగింది. దీనిలో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మ రెడ్డికి తమ సంస్థ ద్వారా చేసిన సహాయ సహకారాల ను ఫోటో రూపంలో ప్రచురించి అట్టి జ్ఞాపకను మధు ధర్మ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్, దేవీ లక్ష్మీ నరసయ్య, మ్యూజిక్ రాజా, కే చంద్రశేఖర్ రెడ్డి , కటుకూరి శంకర్, నల్లవెల్లి శంకర్, రాచకొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జీతం ప్రభుత్వానిది..విధులు వ్యక్తిగతానికా...

**-మండలంలో అధికారుల ఇష్టారాజ్యం**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 10 :** మల్లాపూర్ మండల కేంద్రంలో అటెండర్లు ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ అధికారులకు వ్యక్తిగతానికి పనులు చేస్తున్న వైనం మండలంలో చర్చాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్లితే మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఈజీఎస్ ఔట్ సోర్సింగ్ అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఎంపీడీవో కారును శుభ్రం చేయిస్తున్న సంఘటన మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. దీంతో మండల అధికారి పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిధులు కొరతతో తమ జీతాలు సకాలంలో చెల్లించే కాలంలో అందాలంటే పెద్ద సార్లు చెప్పిన పని చెయ్యాల్సిందే ఊడిగం చేస్తేనే జీతం వస్తుందనేమో ఆ అటెండర్లు ఏ పని చెప్పినా చేస్తున్నారు. చేసిన పనులకు నిధులు మంజూరు చేయరు గాని ఇలాంటి ఊడిగాలు చేయించుకోవడం పరిపాటిగా కొనసాగుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే మల్లాపూర్ మండలంలో నిధుల కొరత ఉన్నా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనడానికి ఇంతకంటే నిదర్శం జిల్లా ఉన్నతాధికారులకు ఎం కావాలో అని మండల ప్రజలు నిలదీస్తున్న పరిస్థితి నెలకొంది. కాగా ఒక వ్యక్తిని రెండు శాఖల పనులకు వాడటం, ఎంపిడివొ వ్యక్తిగత పనుల వాడకం పై జిల్లా అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలి

**-జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 10 :** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని జగిత్యాల జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్ అన్నారు. మంగళవారం మెట్పల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ 100 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. సాధారణ కాన్పుల వలన కలిగే లాభాల గురించి గర్భిణీలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణీలకు అందిస్తున్న సేవలను వివరించాలన్నారు. అనంతరం గర్భిణీలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డా. సాజిద్, ఉపవైద్యాధికారి డా. శ్రీనివాస్, జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా.జైపాల్ రెడ్డి, జిల్లా ప్రోగ్రాం అధికారి డా.సమీయోద్దీన్, గైనకాలజిస్ట్ డా.మాధవి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు...**

దయాగ్నస్టిక్ సెంటర్లు, ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ప్రమోద్ కుమార్ హెచ్చరించారు.మంగళవారం పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, దయాగ్నస్టిక్ సెంటర్లను వైద్యాధికారి డా.అంజిత్ రెడ్డితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న దయాగ్నస్టిక్ సెంటర్కు నోటీసులు జారీ చేశారు. అనంతం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ప్రైవేట్ ఆస్పత్రులు, దయాగ్నస్టిక్ సెంటర్ల నిర్వహకులు తప్పక పాటించాలన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి జీవితఖైదు

**-బాధిత బాలికకు రూ.3లక్షల పరిహారం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 10 :** జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఓ మైనర్ బాలికపై చైత భీమయ్య అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడగా, 2019లో ఫోక్సో చట్టం కింద కేసు నమోదైంది. ఈ కేసులో డిఎస్పీ వెంకటరమణ, సీఐ రాజేష్ లు కోర్టుకు ఆధారాలు సమర్పించగా, పిపి చీటి రామకృష్ణరావు, కోర్టు అధికారులు సాక్ష్యులను కోర్టు ప్రవేశపెట్టగా, మంగళవారం సాక్ష్యులను విచారించిన జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితునికి జీవితఖైదు, రూ.17 వేల జరిమానా విధిస్తూ, మైనర్ బాలికకు రూ.3లక్షల పరిహారం ప్రకటిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరు శిక్ష నుండి తప్పించుకోలేరని, పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహాంతో న్యాయవిచారణ. న్యాయనిరూపణ చేసి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారన్నారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన పిపి చీటి రామకృష్ణరావు, డిఎస్పీ వెంకటరమణ, ఇన్స్పెక్టర్ రాజేష్, ఎస్ఐ ఆరోగ్యం, సిఎంఎస్ ఎస్ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సిఎంఎస్ కానిస్టేబుళ్లు రాజు, కిరణ్, శ్రీధర్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ఘనంగా కవంపల్లి జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 10 :** ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు.మంగళవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరులోని ఉన్నతి కన్వెషన్లో పార్టీ శ్రేణుల మధ్య ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తుద వరకు శ్రమిస్తానన్నారు.కష్టాల్లో వెన్నంటి ఉంటూ వస్తున్న పార్టీ క్యాడర్ను కాపాడుకుంటానని,వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు.చివరి క్షణంలో మంత్రి పదవి రాకపోవడంపై డాక్టర్ కవ్వంపల్లి వ్యాఖ్యానిస్తూ పదవులు శాశ్వతం కాదని, అనుబంధాలే శాశ్వతమన్నారు.మంత్రి పదవి రాలేదని ఎవరూ నిరాశపడవద్దని, ప్రజల ప్రోత్సాహంతో ఆ ప్రయత్నాన్ని కొనసాగిస్తానని,ప్రయత్నించే వారికే విజయం సొంతమవుతుందన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు తరలివచ్చిన ప్రజలకు,పార్టీ శ్రేణులకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.మాజీ జడ్పీటీసీ, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న తపన గల వారికి పదవులు ముఖ్యం కాదన్నారు. డాక్టర్ గా, ఎమ్మెల్యేగా అందించిన సేవలతో కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు.కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్వావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కవ్వంపల్లికి మంత్రిపదవి రాకపోవడం బాధాకరమని,మంత్రిని చేసే బాధ్యత నియోజకవర్గ ప్రజలదేనన్నారు.ఈ వేడుకలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బండారి రమేశ్,నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వాగౌడ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, చైతన్య మహేందర్ రెడ్డి,పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి,తమ్మనవేణి రమేశ్ బుధారపు శ్రీనివాస్,ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి,చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి,గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, అలువాల కోటి, పసుల వెంకటి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఆకుల వెంకన్న,దూలం దేవేంద్ర, రేమిడి తిరుమల్ రెడ్డి,బండారి మల్లేశం, రాములు యాదవ్,ఎలకపల్లి సంపత్, పోలు రాము,రమేష్,మాచర్ల అంజయ్య గౌడ్, ఆశిక్ పాషా,గుజ్జుల రవీంద్ర రెడ్డి, దావు సంపత్ రెడ్డి,కే.మల్లేశం,కంది అశోక్ రెడ్డి, తుర్తి అరవింద్,సాయిరి దేవయ్య,గొల్లెన కొమురయ్య, కోంద్ర సురేశ్,కనకం అశోక్తోపాటు వివిధ గ్రామాల పార్టీఅధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఒకరిని తొక్కేయానుకోవడం బలం కాదు బలహీనతే**

**మంత్రిపదవిని అడ్డుకున్నోళ్లపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సతీమణి డా.అనూరాధ పరోక్ష విమర్శ**

ఒకరిని తొక్కేయాలనుకోవడం వారి బలహీనతే తప్ప బలం ఎంతమాత్రం కాదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సతీమణి డాక్టర్ అనూరాధ అన్నారు. మంగళవారం అల్గునూరులోని ఉన్నతి కన్వెక్షన్ లో ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ జన్మదిన వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ కవ్వంపల్లి కుటుంబానికి బాధలు కొత్తేమీ కాదని, ఎన్నో ఆటుపోట్లు, అవరోధాలను అధిగమిస్తూ ఈ స్థితికి వచ్చామన్నారు. కాలం కలిసొస్తే కవ్వంపల్లి మంత్రి అయ్యే వారని, ఇదే జరిగి ఉంటే ఈ వేడుక మరింత వైభవోపేతంగా జరిగేదంటూ ఆమే భావోద్రేకానికి గురయ్యారు. ఒక వ్యక్తిని ఎదగకుండా తొక్కేయాలనుకోవడం బలం కాదని, అది వారి బలహీనతే అవుతుందనే విషయాన్ని గ్రహించుకోవాలని ఆమె కవ్వంపల్లికి మంత్రిపదవి రాకుండా అడ్డపడ్డ వ్యక్తులు,శక్తులపై పరోక్ష విమర్శ చేశారు. భూమిలో కమ్మేసిన పుడమికి విత్తు భయపడితే ఆ భూమినే చీల్చుకుంటూ మొక్కై మొలిచేది కాదని ఆమె సందర్భోచితంగా చెప్పారు. కారుమబ్బుల వల్ల సూర్యకాంతిని కొంత సేపు మాత్రమే ఆపవచ్చని, శాశ్వతంగా అడ్డుకోవడం కారుమబ్బులకు సాధ్యం కాదన్నారు. ప్రజాభిమానంతో ఎదిగే వారిని ఎవరూ అణచివేయలేరని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు చూపుతున్న ప్రేమ, ఆదరాభిమానాలు, నమ్మకం, అండతోనే అవరోధాలను అధిగమిస్తూ కవ్వంపల్లి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారని డాక్టర్ అనూరాధ చెప్పారు.

## నేడు మెట్పల్లిలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

**చురకలు విలేకరి,మెట్పల్లి, జూన్ 10 :** మెట్పల్లిలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక, రెండవ సిజిఆర్ఎఫ్ నిజామాబాద్ లోకల్ కోర్టును ఈ నెల 11న బుధవారం 33.11కేవీ ఉపకేంద్రం ఆవరణలో నిర్వహిస్తున్నట్టు మెట్ పల్లి ఆపరేషన్ ఏడిఈ దురిశెట్టి మనోహర్ తెలిపారు. ఈ మేరకు ఏడిఈ మనోహర్ మాట్లాడుతూ లోకల్ కోర్టులో మెట్ పల్లి ఆపరేషన్ సబ్ డివిజన్ పరిధి మెటుపల్లి రూరల్, మెటుపల్లి టౌన్ -1, మెటుపల్లి టౌన్ -2 సెక్షన్ల కు చెందిన వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, సమస్యలు దాఖలు చేసుకొనే వీలు ఉందన్నారు. ఈ వేదికలో సిజిఆర్ఎఫ్-లోకల్ కోర్టు ఛైర్ పర్సన్ ఎరుకల నారాయణ, మెంబర్ టెక్నికల్ రామకృష్ణ, మెంబర్ అకౌంట్స్ కిషన్, నాల్గవ సభ్యుడు మరిపల్లి రాజగౌడ్ పాల్గొంటారన్నారు. లోకల్ కోర్టు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు వుంటుందని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ మెట్ పల్లి ఏడిఈ దురిశెట్టి మనోహర్ సూచించారు.

## ముగిసిన శివాని వేసవి నాట్యకళా శిక్షణా తరగతులు



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 10 :** ధర్మపురి పట్టణంలో నాట్య గురువు సామ శివాని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కూచుపూడి నృత్య శిక్షణ శిబిరం వేసవి తరగతులు మంగళవారం ముగిశాయి. కూచుపూడి శిక్షణలో భాగంగా వినాయక కౌత్వం,అన్నమాచార్య,రామదాసు కీర్తనలతోపాటు నమః శివాయతే గీతాలపై శివాని చిన్నారులకు శిక్షణ ఇచ్చారు.సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమానికి ఉపాద్యాయులు గజబీమ్కార్ గోవర్ధన్, లత,అంగన్వాడీ టీచర్ బేర మరియలు హాజరై చిన్నారుల నృత్యం, అభినయం, భావవ్యక్తీకరణ తదితర ప్రదర్శనలను తిలకించి నాట్య గురువు శివానిని, విద్యార్థులను అభినందించారు.

## రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూన్ 10 :** కొడిమ్యాల మండలం పూడూరు రైతువేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం వీడియో కాన్ఫారెన్స్ జరిగిందని మండల వ్యవసాయ అధికారిని పి. జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూరగాయల సాగు, పశు పోషణ, వానకాలం లో పశువులలో వచ్చే రోగాల పైన అవగాహన కల్పించడం జరిగిందని, పూడూరు రైతు రాంరెడ్డి టమాటా పంట లో సూది పురుగు నివారణ గురించి తెలుసుకొని సందేహాలు నివృత్తి చేసుకున్నారన్నారు. ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నేరుగా శాస్త్రవేత్తల తో అడిగి తెలుసుకునే అవకాశం కలదనారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకొని పంట సాగు పద్ధతులు, సమస్యల పరిష్కరాలు తెలుసుకోవలన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, గ్రీష్మ, రైతులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 10 :** రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం ధర్మపురిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరికి ఎస్పీ అశోక్ కుమార్ పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల రుణం తీర్చుకుంటా : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**రామ కిష్టయ్య సంగన భట్ల**

స్థానికేతరుడనైన నాకు సంపూర్ణ మద్దతు తెలిపి, రాజకీయ ఎదుగుదలకు చేయూతను అందించిన ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఎంతో రుణ పడి ఉన్నానని,దానిని తప్పక తీర్చుకుం టానని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భావోద్వేగంతో ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్‌లో నూతనంగా మంత్రి పదవి పొంది, ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తొలిసారి మంత్రి హెూదాలో మంగళ వారం ధర్మపురి నియోజక వర్గంలో,క్షేత్రంలో కనీవినీ ఎరగని స్వాగతాన్ని అందుకుని, దైవ పూజాదులలో సెంటిమెంట్ను అనుసరించి, దైవ పూజాదులలో పాల్గొన్న అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 2009 నుండి, ప్రతి ఎన్నికలో ఓడినా, ప్రజలతో మమేకమై,సమస్యల సాధనకు కృషి సల్పానని,పార్టీకి వీర విధేయుడనై



న తనపై అచంచల విశ్వాస ముంచిన, కాంగ్రెస్ అధిష్టానం, పి సి సి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సహకరించి,ఖరారు చేశారని, ప్రజల దీవెనలు కోరుతున్నానన్నారు.

**పట్టు వస్త్రాల సమర్పణ**

మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం సాయంత్రం ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొట్టమొదటి సారిగా ఆలయానికి వచ్చిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దయ, నియోజకవర్గ ప్రజల ఆశీస్సుల వల్ల తనకు మంత్రి పదవి లభించిందన్నారు. ఈ పదవి ద్వారా పేదల సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయబోనని పేర్కొన్నారు.

**ఘన స్వాగతం**

రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి సారి ధర్మపురి నియోజక వర్గ కేంద్రానికి విచ్చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు స్వాగతం లభించింది. ధర్మపురి నియోజక వర్గంలో పత్తిపాక సమీపం నుండి అడుగడుగునా కిలోమీటర్ల దూరాన గల ధర్మపురి క్షేత్రం వరకు ఆయనను పూలమాలలతో సత్కరించి, స్వాగతం పలికి, వేలాది ద్విచక్ర వాహనాలపై నాయకులు మిన్నంటిన నినాదాలు చేస్తూ, పార్టీ జెండాలు హస్తాలబూని, భారీ ర్యాలీ నిర్వహించారు.

# మౌళిక వసతుల కల్పనకు కృషి



## -జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 10 :** డబుల్ బెడ్రూం కాలనీలో మౌళిక వసతుల కల్పనకు సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కృషి చేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం డబుల్ బెడ్రూం కాలనీ వాసులు ఎమ్మెల్యే డా. సంజయ కుమార్ను కలిపి డబుల్ బెడ్రూం కాలనీలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, మౌళిక వసతులను కల్పించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూం కాలనీలో మౌళిక వసతుల కల్పనకు సీఎం రేవంత్రెడ్డి సహకారంతో కృషి చేస్తున్నానని, ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరేందర్, రమేష్, స్వామి, విజయ, ఖలీల్, శ్రీను, పద్మ, అజ్జర్, రవికుమార్, ఫజల్, శివాజీ, అక్మల్, కమలాకర్, కృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీను బాబు సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం

## -మహాదేవపూర్ లో కటకం అశోక్ ఆధ్వర్యంలో సంబరాలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 10 :** కాంగ్రెస్ పార్టీ దుద్దిళ్ల శ్రీను బాబును గుర్తించి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించింది అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం అశోక్ ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరులు మన అందరి ప్రియతమ యువనాయకులు దుద్దిళ్ళ శ్రీను బాబుకి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మహాదేవపూర్ పట్టణంలోని శ్రీపాద చౌరస్తాలో కటకం అశోక్



ఆధ్వర్యం లో భారీ బాణాసంచ కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా కటకం అశోక్ మాట్లాడుతూ, దుద్దిళ్ళ శ్రీను బాబు నియామకానికి సహకరిం చిన సోనియా గాంధీ కి రాహుల్ గాందీ కి,మల్లికార్జున కార్గే కి,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,శ్రీధర్ బాబు కి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,కె సీ వేణుగోపాల్ కి మరియు తెలంగాణ రాష్ట్ర నాయ కత్వానికి మా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలపడం జరిగింది. రాబోయే రోజుల్లో దుద్దిళ్ల కుటుంబం మరెన్నో గొప్ప అధిరోహాలు అందుకోవాలని కోరుకుం టున్నామని అన్నారు.పేద ప్రజల ఆపద్బాంధవుడు వారి యొక్క సేవలను కాంగ్రెస్ పార్టీ గుర్తించి వారికి రాష్ట్ర నాయకత్వంలో భాగస్వామ్యం కల్పించి నదుకు కాంగ్రెస్ పార్టీకి మరింత కృషి చేస్తూ ముందుకు సాగుతారని వారన్నారు.ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు ఆరోగ్య మరియు అవసరాలను తీర్చే విధంగా నాయకులు శ్రీనుబాబు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఅక్బర్ ఖాన్, పాక్స్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రెటరీ మతిన్ ఖాన్, మాజీ ఎంపీటీసీ సుధాకర్, దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజు,అయిత తిరుపతి రెడ్డి, మైనార్టీ టౌన్ అధ్యక్షులు నాయుమోద్దీన్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు పిప్పిరెడ్డి రంజిత్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ కదర్ల నాగరాజు, చేకూర్తి శంకర్, హరీష్, కాల్వ గంగయ్య, లడ్డు, సమ్మయ్య, కృష్ణ మూర్తి, సల్లూరి సదానందం, చెన్నూరి వెంకటయ్య, పల్లె రాజయ్య, మోతె సమ్మయ్య, అటకపురం స్వామి, రఫ్,మాజీ ఉపసర్పంచ్ మోతె సాంబయ్య మండల, పట్టణ, యూత్, కాంగ్రెస్ సీనియర్, కాంగ్రెస్ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 'సాక్షి' కార్యాలయాలపై దాడి అప్రజాస్వామికం



## -ఏపీ ప్రభుత్వం తీరు మార్చుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ హెచ్చరిక

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 10 :** ఏపీలో సాక్షి దినపత్రిక, టీవీ చానళ్ల కార్యాలయాలపై టీడీపీ ప్రభుత్వం కక్షపూరిత చర్యలు అప్రజా స్వామికమని,మీడియా స్వేచ్ఛను హరించడం రాజ్యాంగ విరుద్ధమని టీయుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్రశేఖర్, సాక్షి దినపత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో ఇన్‌చార్జీ భాషబోయిన అనిల్‌కుమార్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో ఏపీలో సాక్షి కార్యాలయాలపై దాడులు, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టును నిరసిస్తూ.. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వం మీడియాపై కక్ష సాధింపులను తీవ్రంగా ఖండించారు.ఇటీవల ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి మీద కేసులు బనాయించడం,తాజాగా కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేయడం, సాక్షి కార్యాలయాలపై దాడులకు పాల్పడటం భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలి గించే విధంగా ఉందని మండి పడ్డారు. ఏపీ పోలీసులు పరిధి దాటి వ్యవహరి స్తున్నారని, ప్రభుత్వాలు చెప్పిన విధంగా కాకుండా రాజ్యాంగ బద్ధంగా వ్యవహ రించాల్సిన పోలీసులు అతిథిగా ప్రవర్తి స్తున్నారని ఆరోపించారు.రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు తిలోదకాలు ఇచ్చేలా ఉన్న ఏపీ ప్రభుత్వ చర్యలను దేశవ్యాప్తంగా మీడియా ప్రతినిధులు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ఏపీ సర్కారు పత్రికా కార్యాలయాలపై, మీడియా ప్రతినిధులపై దాడులు ఇలా కొనసాగిస్తే అదే స్థాయిలో నిరసనలు చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసనలో టీయూడబ్లూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలగందుల రవీందర్,రాష్ట్ర మెడికల్ కమిటీ సభ్యులు బల్మూరి విజయ సింహారావు, ఎన్ మహేంద్ర చారి రాష్ట్ర దాడుల కమిటీ సభ్యులు ఈద మధుకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏలేటి శైలేందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ నర్సింగం జక్కుల సుమ బి సతీష్ జీఎస్ ఆనంద్‌తో పాటు సీనియర్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరిని సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

## - రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో

**చురకలు విలేఖరి,జగిత్యాల, జూన్, 10 :** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసి, మంత్రి హెూదాలో మొదటిసారి జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజక వర్గానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో



బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జాజాల రమేష్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంటి గంగారం, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, జగిత్యాల మండల అధ్యక్షుడు బందెల , ఎండపల్లి మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, బీసీ నాయకులు రాపర్తి వినోద్, గట్ల శ్రీనివాస్ బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది),యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.